సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

9705347494

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

గోవిందా... గోవిందా



శ్రీవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

కొమ్మాది : రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తుల పోటెత్తారు. శ్రీవారికి ప్రీతికరమైన రోజు కావడం, సెలవురోజు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తుల బారులు తీరారు. వేకువ జామున సుప్రభాతసేవ, తోమాల సేవ అనంతరం భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అన్నమయ సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

గురుకుల విద్యార్థినులకు అభినందనలు

మధురవాడ: మధురవాడ రిక్షా కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల సెంటర్ ఎక్సలెన్స్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ టి. నాగమణి, ఉపాధ్యాయులు అభినందించారు. మొదటి సంవత్సరంలో 59 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 47మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్.మోద ప్రియాంక ఎంపీసీలో 452 మార్కులు, బైపీసీలో జి.రమ్య 426మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 56మంది హాజరు కాగా 49 మంది ఉత్తీర్ణత సాధించి 88శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో కె. శ్రీవిద్య 946, ఎంపీసీలో ఎం. స్వాతి 887 మార్కులు సాధించారు.

త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



మద్దిలో త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం: మండలంలోని మద్దిలో శనివారం త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను ఎంపీపీ కంటుబోతు రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కె.త్రినాథరావు, సభ్యులు జి.కృష్ణసూరప్పడు, వి.సురేష్, ఎస్. శ్రీనివాసరావు, బి.పైడన్న, ఎస్.సూర్యనారాయణ, పాల్గొన్నారు.

ముగిసిన పాథాలజీ వారోత్సవాలు

తగరపువలస: జాతీయ పాథాలజీ దినోత్సవం సందర్భంగా సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాలలో నిర్వహించిన పాథాలజీ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా భారతీయ పాథాలజీ పితామహుడు డాక్టర్ వి.ఆర్.ఖనోల్కర్ జయంతి సందర్భంగా పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎ.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అండర్ మై మైక్రోస్కోప్ అనే అంశంపై పోస్టర్ పోటీలు నిర్వహించారు. రక్తదానం ప్రాముఖ్యతపై పీజీ విద్యార్థులకు పోస్టర్ పోటీలు, ఇంటర్న్‌లకు రంగుల పోటీలు నిర్వహించారు. ఓరల్ పాథాలజీ అప్‌డేట్స్‌పై ఆసక్తికరమైన కేసులపై అధ్యాపకులు హెచ్‌ఓడీతో చర్చించారు. విజేతలకు డీన్ డాక్టర్ పీవీ సుధాకర్ సర్టిఫికెట్లు అందించారు. రోగ నిర్ధారణ, నిర్వహణలో పాథాలజిస్ట్ పాత్రను ఆయన తెలియజేశారు.

రేపటి నుంచి నూకాలమ్మ ఉత్సవాలు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడలో సోమవారం నుంచి గ్రామ దేవత నూకాలమ్మ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలు 23 వరకు నిర్వహిస్తామని, ప్రతి రోజూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

‘పంచగ్రామాల’ పాపం టీడీపీదే

- చంద్రబాబు హయాంలోనే భూ సమస్య
- పంచగ్రామాల ప్రజలకు మేలు చేసిన సీఎం జగన్
- గంటా పెద్ద భూకబ్జాదారుడు
- టీడీపీకి ఓటు అడిగే అర్హత లేదు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విజినిగిరిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విజినిగిరిపాలెం వైఎస్సార్‌సీపీ నాయకులతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం : టీడీపీ ప్రభుత్వంలోనే పంచగ్రామాల భూ సమస్య ఏర్పడిందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని, 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సింహాచలం దేవస్థానానికి చినగదిలి, పెందుర్తి ఎమ్మార్వోలు రైతువారీ పట్టాలు జారీచేశారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి నియోజకర్గం 98వ వార్డులోని అడవివరం పరిధిలో ఉన్న విజినిగిరిపాలెంలో శనివారం ముత్తంశెట్టి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీని, భీమిలి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల నుంచి పంచగ్రామాల భూ సమస్య నెలకుందన్నారు. 13 వేల మంది ప్రత్యక్షంగాను, లక్షమంది పరోక్షంగాను ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇళ్ల మరమ్మతులు కూడా చేసుకోని పరిస్థితిలో ప్రజలు ఉంటే టీడీపీ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కానీ పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులు చేసుకునేందుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. అలాగే పంచగ్రామాల భూసమస్యను శాశ్వతంగా పరిష్కరిచేందుకు వైఎస్సార్‌సీపీ విశేషంగా కృషి చేసిందన్నారు.

సుమారు రూ.1900 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని సింహాచలం దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రికాగానే సమస్య పూర్తిగా పరిష్కరించనున్నామని తెలిపారు. ప్రతీ వార్డు, గ్రామంలోను సచివాలయం, వలంటర్ వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటి వద్దకే పింఛన్లు, సంక్షేమ ఫలాలు అందేలా చేశారన్నారు. భీమిలి నియోజకర్గంలో 127 సచివాలయాలు ఉన్నాయని, ఆ సచివాలయాల పరిధిలో ఉన్న ప్రతీ ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నానన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉంటే తక్షణం పరిష్కారం చూపానని పేర్కొన్నారు. మేజర్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని చెప్పారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని 14వార్డుల పరిధిలో రూ.2200 కోట్ల సంక్షేమ పథకాలకు, రూ.500కోట్ల అభివృద్ధి పనులకు ఖర్చుపెట్టడం జరిగిందని వివరించారు.

గంటా ఏనాడైనా పట్టించుకున్నాడా..

టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు భీమిలి ఎమ్మెల్యేగా పని చేసిన గంటా శ్రీనివాసరావు ఏనాడూ నియోజకర్గాన్ని గానీ, ప్రజలను గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ముత్తంశెట్టి శ్రీనివాసరావు గుర్తు చేశారు. భీమిలిలో అనేక భూకబ్జాలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. చివరికి చంద్రబాబు గంటాకే సీటు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుకి గానీ, టీడీపీ అభ్యర్థులకుగానీ ప్రజలకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు పీతల అప్పలరాజు, కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, వర్మ, శిడగం తాతబాబు, ఆదిరెడ్డి, తెడ్లపు మహేష్, బోర కృష్ణారెడ్డి, మధురెడ్డి, శ్రీను, తొమురోతు రాము,ఎన్. అప్పారావు, విజినిగిరిపాలెం వైఎస్సార్‌సీపీ నాయకులు మజ్జి ధర్మా, మజ్జి అప్పలరమణ, విజినిగిరి కృష్ణమూర్తి, మొయ్యి రమణ,మజ్జి అప్పన్న, పాలూరి శ్రీనివాసరావు, విజినిగిరి వరహానరసింహం పాల్గొన్నారు.

ప్లీజ్ ప్రచారానికి రండి..!

- ప్రాథేయపడుతున్నారాని కూటమి కార్యకర్తలు
- గంటా ప్రచారానికి ఉమ్మడి పార్టీల క్యాడర్ దూరం



ఎండాడలో అద్దె మనుషులతో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొమ్మాది : భీమిలిలో కూటమికి ఓ వైపు ఎండలు..మరోవైపు కార్యకర్తల సెగ తగులుతుండడంతో పోటీ చేస్తున్న గంటా శ్రీనివాసరావు బేల చూపులు చూస్తున్నాడు. ప్రచారానికి ఎవరూ ముందుకురాకపోవడంతో తలలుపట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రతి రోజూ ఉదయం జనసేన, బీజేపీ నాయకులు ఇళ్లకు వెళ్లి ప్రచారానికి రావాలని టీడీపీ నేతలు ప్రాథేయపడుతున్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ, సుభాష్‌నగర్, ఎస్సీకాలనీ, బీసీ కాలనీల్లో ప్రచారానికి కార్యకర్తలు దూరం కావడంతో నాయకులు చేసేదేమి లేక రోజుకు రూ. 300 ఇస్తూ, అద్దె మనుషులు తీసుకొచ్చి ప్రచారం నిర్వహిస్తున్నారు. జీవీఎంసీ 4వ వార్డులోని ఇదే పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ వార్డులో ప్రచారం చేయాలని టీడీపీ నాయకులు భావించినప్పటికీ కార్యకర్తలు, కూటమి నాయకులు ముందుకు రాకపోవడంతో కేవలం 30 నిమిషాలు ప్రచారం చేసి..ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టుంగ్‌లకే పరిమితమయ్యారు.

దుబాయ్‌కి సందీప్

జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ దుబాయ్‌వెళ్లి సమ్మర్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో జనసేన కార్యకర్తలంతా ఇళ్లవద్దే సేదతీరుతున్నారు. సందీప్ దుబాయ్‌లో ఎంజాయ్ చేస్తుంటే ఎండలో మేమెందుకు ప్రచారం చేస్తూ కష్టపడాలి అని నియోజకవర్గ జనసేన నాయకులు రుసరుసలాడుతున్నారు. దీంతో గంటా అండ్ గ్యాంగ్‌కు ఎటూ పాలుపోవడం లేదు.

ఐరన్‌మ్యాన్ కృష్ణకు అభినందనలు



సీపీ రవిశంకర్ సమక్షంలో కానిస్టేబుల్ కృష్ణను అభినందిస్తున్న దివీస్ యాజమాన్యం

తగరపువలస: విశాఖ నగరానికి చెందిన కానిస్టేబుల్ పరవాడ కృష్ణ మూడుసార్లు విదేశీగెడ్డపై ఐరన్ మ్యాన్ పతకాలు సాధించడంపై శనివారం భీమిలి మండలం చిప్పాడ దివీస్ యాజమాన్యం అభినందించింది. సంస్థ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దివీస్ డైరెక్టర్ సూర్రెడ్డి దేవేందర్ మాట్లాడారు. అంతర్జాతీయ వేదికలపై సతా చాటిన కృష్ణకు తమ సంస్థ ప్రోత్సహించిందన్నారు. భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామన్నారు. సీపీ రవిశంకర్ మాట్లాడుతూ దేశంలోని పోలీస్ వ్యవస్థ నుంచి మూడుసార్లు పతకాలు సాధించిన కృష్ణ మన విశాఖకే గర్వకారణమన్నారు. 3.86 కిలోమీటర్ల స్విమ్మింగ్, 180.25 కిలోమీటర్లు సైక్లింగ్, 42.2 కిలోమీటర్ల రన్నింగ్‌లో కృష్ణ ప్రతిభ చాటుకున్నాడన్నారు. కృష్ణకు ఆర్థిక సహకారం అందిస్తున్న దివీస్ యాజమాన్యానికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎల్‌వీ రమణ, జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు, భీమిలి సీఐ డి.రమేష్, సంస్థ సీఎస్‌ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మజ్జివలసలో భారీ బహిరంగ సభ

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

భీమునిపట్నం: మజ్జివలసలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయం పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు సభ జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యుడు, పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పార్టీ నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ 16 మంది సర్పంచ్‌ల్లో ఒకరు పార్టీని వీడి వెళ్లిపోతే..అందరూ వెళ్లిపోయినట్టు టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఆదివారం జరిగే సభ ద్వారా టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొడతామన్నారు. ఎన్ని పార్టీలు వచ్చినా..ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్సార్‌సీపీని ఏంచేయలేరని ముత్తంశెట్టి స్పష్టం చేశారు. కార్యక్రమంలో భీమిలి, పద్మనాభం ఎంపీపీలు దంతులూరి వాసురాజు, కంటుబోతు రాంబాబు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, దాట్ల పెదబాబు, సరగడ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న నామినేషన్

ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు నామినేషన్ వేయనున్నట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. పార్టీ శ్రేణులంతా తరలిరావాలని కోరారు.

మీ ఆదరణ మరువలేను

- రాజకీయ వ్యాపారులకు బుద్ధి చెప్పండి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మధురవాడలో ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతులు పడుతున్న మహిళలు



మధురవాడ సంతలో వస్త్ర వ్యాపారికి కరపత్రం అందజేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ: నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్లినా ప్రజలు నుంచి విశేష ఆదరణ, అభిమానం లభిస్తోందని, ఇది ఎంతో ఆనందాన్ని, నూతన శక్తిని ఇస్తోందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధితో ప్రజలకు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. శనివారం సాయంత్రం మధురవాడ భగవాన్‌దాస్ కాలనీ, శ్రీవల్లి నగర్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మధురవాడ వారపు సంతలో వ్యాపారులకు కరపత్రం అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు రాజకీయ వ్యాపారని, ఎన్నికలు సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని చెప్పారు.

కరోనా సమయంలో కూడా వీరు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి అన్నారు. భగవాన్ దాస్ కాలనీలో మేజర్ డ్రైన్, పార్కుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. శ్మశాన వాటిక సమస్యలు కూడా పరిష్కారం చేస్తామన్నారు. అలాగే చిరు వ్యాపారులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీకి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ చేకూర్చాలన్నారు.కార్యక్రమంలో వివిధ విభాగాల నాయకులు బొట్ట అప్పలరాజు, డాక్టర్ గాదే రోశిరెడ్డి, సియాద్రి కనక రాజు, బెల్లాన ప్రసాద్, పిళ్లా సురేష్, యర్రా జోగారావు, పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, పిళ్లా రమణ, మడక ఈశ్వరరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

రాములోరి పెళ్లికి ఉత్సవ రాట



పాత మూలకుద్దు రామాలయం వద్ద ఉత్సవ రాట వేస్తున్న మహిళలు

మధురవాడ: రాములోరి పెళ్లికి ఊరూవాడా సిద్ధమవుతోంది. 17వ తేదీన జరిగే సీతారాముల కల్యాణం , ఉత్సవాల నిర్వహణకు పలు చోట్ల శ్రీకారం చుట్టారు. ఈ మేరకు గణేష్‌నగర్‌లోని శ్రీ విజయ గణపతి పంచాయతన దేవాలయంలో శనివారం పందిరిరాట వేశారు. ఈ సందర్భంగా గణపతికి, సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంధి నాయుడు యశోధ దంపతులతో అర్చకులు పద్మనాభశర్మ, నవీన్ శర్మలు పందిరి రాట వేయించారు. కార్యక్రమంలో ఆలయ సమన్వయ కమిటీ సభ్యులు చలుమూరు శ్రీనివాస్, వాసు రేణుక, బొట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మధురవాడ సిద్ధేశ్వర స్వామి పీఠంలోని పంచముఖ స్వామి ఆలయంలో అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆలయ ధర్మక ఎ. సరసింహమూర్తి, ఇతర భక్తులతో ఉత్సవరాట వేయించారు.

పీఎంపాలెంలో..

పీఎంపాలెం: రత్నగిరి హౌసింగ్ బోర్డు కాలనీ పీఎంపాలెం మూడో బస్టాపు సమీపంలోని రాముల వారి కోవెల వద్ద సీతారామకల్యాణ వేడుకలు ఈ నెల 17వ తేదీన వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఆరోజు ఉదయం 6 గంటల నుంచి దేవాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తారు.

నవమి ఉత్సవాలకు రాట

తగరపువలస: భీమిలి మండలం పాత మూలకుద్దులో ఈ నెల 17న నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం సీతారామాలయం వద్ద శాస్త్రోక్తంగా ఉత్సవరాట వేశారు. అర్చకుడు పార్థు మాట్లాడుతూ ఆరోజు ఆలయం వద్ద సంప్రదాయ పద్ధతిలో సీతారాములకు కల్యాణం, పల్లకీ సేవ, అన్నదానం, ప్రసాదాల పంపిణీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వీఆర్వో కొయ్య అప్పల సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి



చందక గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కల్లివానిపాలెం యాతపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

ఆనందపురం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాలి.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి..అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పార్టీ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చందక గ్రామంలో శనివారం వైఎస్సార్ సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలన్నా, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నా, అవినీతి లేని పాలన కావాలన్నా మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీని గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, సర్పంచ్ బంక శ్రీను, నాయకులు లోలుగు రాజు, గుసిడి వెంకట రమణ, పాలూరి బంగారు నాయుడు, పడాల రాము, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఇల్లాపు వెంకటరావు, బంక అప్పారావు, రెడ్డి గురునాయుడు, గుసిడి అబద్ధం తదితరులు పాల్గొన్నారు. గంభీరం పంచాయతీ కల్లివానిపాలెం యాతపేటలో రెండో రోజు వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టా రామకృష్ణ, ఇల్లిపిల్లి నరిసింగరావు, కిల్లి కిరణ్, తెడ్లాపు గోవింద్, ఉప్పాడ అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16 మంది వలంటీర్ల రాజీనామా



సచివాలయంలో కార్యదర్శి రఘునాథబాబుకు రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి గ్రామ సచివాలయానికి సంబంధించిన వలంటీర్లు శనివారం తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి డి.రఘునాథబాబుకు అందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తాము స్వచ్ఛంధంగా రాజీనామాలు సమర్పించామన్నారు. ఇందులో ఎవరి ప్రమేయం లేదన్నారు. రాజీనామాలు సమర్పించిన వలంటీర్లలో గౌతమి, దుర్గ, సంకురుభుక్త సురేష్ కొంకి రాజేష్, యోనా, కుమారి, రమేష్, అప్పలకొండమ్మ, రమణ, లొడగల శ్రీను, అల్లు శ్రావణి, రాము అప్పలనాయుడు, శేషు, బి.రాజేష్, గౌరి, రూప, సంతోష్‌లక్ష్మి ఉన్నారు.

ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ..



మద్దిలో కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం: మండలంలోని మూడు గ్రామాల్లో శనివారం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీలను గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. మద్ది, విలాస్కాన్‌పాలెం, అనంతవరం గ్రామాల్లో ఈ ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి అభివృద్ధికి సంబంధించి కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బుగత సత్యనారాయణ, బుగత శ్రీనివాసరావు, కంటుబోతు రాజన్న, కిలపర్తి సత్యనారాయణ, నల్లి సన్యాసప్పడు, బోని సన్యాసి నాయుడు, రాంసింగ్ ముత్యాలునాయుడు పాల్గొన్నారు.

ఒకేషనల్ కోర్సులో నౌషద్ ప్రతిభ



తగరపువలస: భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ గ్రూప్ సీఎస్‌సీ మొదటి సంవత్సరం విద్యార్థి షేక్ నౌషద్ ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు. 400 మార్కులకు గాను నౌషధ్ 384 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు నౌషద్‌ను అభినందించారు.

పూనిగట్టు నిర్మించాలని వినతి



ముత్తంశెట్టికి వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

భీమునిపట్నం: భీమిలి గోస్తని నదిపై పూనిగట్టు నిర్మించాలని శనివారం భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎల్.రావు ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంధ సంస్థల పతినిధులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోస్తనిలోని నీరు వృథాగా సముద్రంలోకి పోతోందన్నారు. దీనిని అరికట్టి అందరికి తాగు నీరు ఇవ్వాలంటే పూనిగట్టు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

శ్మశాన స్థలం ఆక్రమణపై చర్యలకు డిమాండ్

భీమునిపట్నం: భీమిలి బీచ్‌రోడ్డులోని మత్స్యకారులకు సంబంధించి శ్మశాన స్థలం ఆక్రమణకు గురవుతోందని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎగువపేట మత్స్యకారుల గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో శనివారం మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, మైలిపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ పూర్వ కాలం శ్మశాన స్థలం తమ ఆధీనంలో ఉందని, దీనిని తాము వినియోగిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల ఇక్కడ రిసార్ట్, రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. దీని వెనుక ఉన్న శ్మశాన స్థలాన్ని ఆక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం



పునుగులు వేసే వ్యాపారికి సాయం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పోతిన హనుమంతురావు



చంద్రంపాలెంలో ఓ వ్యాపారికి కరపత్రం అందజేస్తున్న పోతిన శ్రీనివాసరావు, కృష్ణమూర్తి

జీవీఎంసీ 5,7 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం

మధురవాడ: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకులనే గెలిపించాలని మధురవాడ పరిధిలోని జీవీఎంసీ 5, 7 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. 5వ వార్డు శివశక్తినగర్, శ్రీలక్ష్మీనగర్, హనుమాన్ నగర్ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. వివిధ విభాగాల నాయకులు పోతిన సురేష్ కుమార్, భగాది లక్ష్మణ, ఎస్.బాబ్జి, జీఎస్ రెడ్డి, ముగడ రమణ, కూన రమణ, నిమ్మకాయల గణేష్, షరీఫ్, బోయి సూర్రెడ్డి, చింతాడ రామలక్ష్మి, రుషికేష్ తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ 7వ వార్డు చంద్రంపాలెం పరిసర ప్రాంతాలలో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, తదితరుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల నాయకులు నాగోతి తాతారావు, వంకాయల మారుతీ ప్రసాద్, జగ్గుపిల్లి నరేష్, పీవీజీ అప్పారావు, పోతిన పైడిరాజు, పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా రాము, పిళ్లా రమణ, పిళ్లా సన్యాసిరావు, పిళ్లా అప్పన్న, పి. వెంకట రమణ, చేకూరి రజని, కె. శ్రీదేవి, తమ్మినేని వరలక్ష్మి, పి. పోతురాజు, పోతిన కనకారావు పాల్గొన్నారు.